రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

ఫిబ్రవరి 25, 2014

# బీజేపి, మైనారిటీలు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

బీజేపి యెక్క మైనారిటీ మోర్చా, రాష్ట్రీయ ముస్లీం మంచ్ లు కలిసి ఈ రోజు క్రొత్త ఢిల్లీలో ఒక మహాసభను జరిపారు. దాని ప్రారంభ సభకు నేను హాజరు అయ్యాను. ఆ మహాసభను పార్టీ అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగ్ ప్రారంభించారు. ఆ మహాసభకు హాజరైన ప్రతినిధుల స్పందన అమోఘం.

బీజేపీని గురించి మైనారిటీలలో భయందోలనలు కలిగించేందుకు చాలా సంవత్సరాలుగా ప్రచారం జరిపారు. బీజేపిలో మైనారిటీలపై వివక్ష లేదని మైనారిటీలను ఒప్పించడానికి ఆ వర్గంలో పనిచేస్తున్న కార్యకర్తలు చాలా కష్టపడవలసి వచ్చింది. ఇటీవల మైనారిటీలను ఆకట్టుకొన్న పార్టీ తీసుకొన్న కొన్ని నిర్ణయాలను ఇక్కడ ఉదాహరిస్తున్నాము. దేశ వ్యాప్తంగా 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక కల్లోలాల తరువాత సిక్కులతో పార్టీకి మంచి సంబంధాలు కొనసాగుతున్నాయి. సిక్కు వర్గానికి చెందిన బీజేపి సభ్యులు పంజాబ్, ఢిల్లీ, రాజస్తాను, ఎం.పి., ఛత్తీస్ గర్, ఉత్తరాఖండ్ నుండి రాష్ట్ర శాసన సభలకు, పార్లమెంటుకు ఎన్నికైనారు. సిక్కు వర్గానికి చెందిన చాలమంది రాజకీయ కార్యకర్తలు ఇప్పుడు బీజేపితో పని చేస్తున్నారు.

గోవా అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ చాలా మంది క్రిస్తియన్లను నిలబెట్టింది. గోవాలో చాలామంది మైనారిటీ వర్గీయులు బీజేపికి ఓటు వేసారు. దానితో క్రిష్టియన్లకు, బీజేపికి మధ్య గోవాలో ఊహాత్మకముగా ఉన్నగోడ తొలగింది. చాలామంది మంత్రులు, ఉప ముఖ్య మంత్రితో కలిపి, మైనారిటీ వర్గానికి చెందినవారు. ఇటీవల రాజస్తానులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నలుగురు మైనారిటీ వర్గానికి చెందిన వారు, ఇద్దరు సిక్కులు, ఇద్దరు ముస్లీములు, సభ్యులుగా ఎన్నికయినారు. ఆ నలుగురూ బీజేపికి చెందినవారు. గుజరాత్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లో చాలామంది మైనారిటీ వర్గీయులు మునిసిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికయినారు. మైనారిటీ వర్గానికి చెందిన చాలా మంది సభ్యులను

నిలబెట్టినప్పుడు, వారిలో నాయకులను తయారుచేయాలని ప్రయత్నించినపుడు, ఓటర్ల నుండి అనుకూలమైన స్పందన లభించింది.

మైనారిటీల విషయంలో బీజేపికి, ఇతరులకు ఉన్న వ్యత్యాసం ఏమిటంటే, మైనారిటీలను మేము రాజకీయ పావులుగా ఉపయోగించము. వారిని మాతో సమానముగా పరిగణిస్తాము, వారి సమస్యలను మరే ఇతర పౌరుల సమస్యలతో సమానముగానే పరిగనిస్తాము. భారత దేశాన్ని 'కల్లోలాలు లేని దేశంగా' తయారు చేస్తాము అని ఈ రోజు మహాసభలో ప్రకటిస్తూ, దేశంలోని ప్రతి పౌరుడికీ, మైనారిటీలతో సహా, భద్రతను కల్పిస్తామని; అందరినీ సమానముగాను, వివక్షకు తావులేకండా చూస్తాము అని హామీ ఇచ్చాము. మేము ప్రతి ఒక్క భారతీయుని ఆర్థికాభివృద్ధికి పాటుపడుతామని, దానిలో మైనారిటీ వర్గం వారు కూడా భాగాస్వాములని, వారి జీవన సరళిని మెరుగు పరుస్తామని హామీ ఇచ్చాము.

బీజేపి మద్దతుదారులు దేశవ్యాప్తంగా ఒక వెయ్యి ఇటువంటి మహాసభలను నిర్వహించాలని, దానిలో మైనారిటీల వ్యవహారంలో బీజేపి అవగాహనను మైనారిటీ వర్గాల వారికి తెలియజేయాలని, బీజేపి వ్యతిరేకులు వారిలో సృష్టించిన అపోహలను తొలగించాలని ఈ మహాసభలో నిర్ణయించడం జరిగింది.

✻✻✻✻✻